నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 18 జనవరి 2025 పేజీలు 8

## శ్రీశైలేశునికి పుష్పోత్సవం

- అశ్వవాహనంపై విహరించిన ఆది దంపతులు
- స్వామి అమ్మవార్లకు శయనోత్సవం,ఏకాంతసేవ
- శ్రీశైలంలో ముగిసిన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు



2లో

స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

### పండుగవచ్చే- పైసలు అయిపోయే ..

## పయనం ఎటో..

- గ్రామ గ్రామాలు వలసబాటలు
- గ్రామాలన్నీ ఖాళీ



అగసనూరులో టెంపులో బయలుదేరుతున్న వలస కూలీలు

**కోసిగి మేజర్ న్యూస్:** దేవర, సంక్రాంతి పండుగలుకు పైసలు ఖర్చు చేసుకొని పైసలు అయిపోవడంతో బతుకు తెరువుకు పయనం ఎటు సాగుతుందో తెలియని పరిస్థితిల్లో కోసిగి మండలంలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. దేవర, పండుగలు అయిపోయిన వెంటనే ప్రతి గ్రామంలో ప్రతి ఇంటినుండి వేల సంఖ్యల్లో వలసబాట పడుతూనే ఉన్నారు. మూడురోజులుగా గుంటూరు, బెంగళూరు, కడప వంటి ప్రాంతాలకు పిల్ల, తల్లి కుంటుబసమేతంగా ఆటోల్లోను, టెంపుల్లోను, ట్రైన్‌ల్లోను పయనమవుతున్నారు.ఎక్కడచూడినా.. సామాన్లతో నిత్యాసవర వస్తువులు మూటకట్టుకొని గ్రామాలను వదిలి వెళ్ళిపోతున్నారు. అయితే సొంత గ్రామంలో మిగతా 2లో

### నెరవేరుతున్న

## హక్కుల ఐక్యవేదిక డిమాండ్లు

- భారత్ సారధ్యంలో ఓర్వకల్లులో పారిశ్రామిక విప్లవం
- విభజన చట్టంలో సూచించిన మేరకు ఆస్తులు, భవనాలు మాకివ్వండి
- కృష్ణాబోర్డు కాదు..కృష్ణా జలాలు సంపూర్ణంగా ఇవ్వండి
- చిరంజీవి భాజాపాలో చేరుతారన్నది ఊహాగానాలే
- సంగమేశ్వరం వద్ద ఐకానిక్ బ్రిడ్జ్ కాదు ఇరిగేషన్ ప్రాజెక్టు కావాలని గడ్కరీని కోరాం
- మాజీ రాజ్యసభ సభ్యులు భాజాపా నేత టిజి.వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక రాయలసీమ హక్కుల ఐక్య వేదిక గతంలో చేసిన డిమాండ్లు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని రాజ్యసభ మాజీ సభ్యుడు, భాజపా నేత టి.జి.వెంకటేష్ చెప్పారు. తన కుమారుడు, రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్ సారధ్యంలో కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైందని ఆయన చెప్పారు. ఓర్వకల్లును పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేయాలని హక్కుల ఐక్యవేదిక డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేయవద్దని తాను ప్రారంభించిన రాయలసీమ హక్కుల ఐక్యవేదిక డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేస్తూ రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ఆ డిమాండ్ నెరవేరలేదని చెప్పారు. నాలుగు సంవత్సరాలు రాష్ట్రం ముక్కలు కాకుండా కాపాడుకుంటూ వచ్చామని ఆయన తెలిపారు. అయితే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో తాము అభివృద్ధికి దూరమయ్యామంటూ తెలంగాణా రాష్ట్ర సమితి చేసిన పోరాటానికి కేంద్రంలోని కొంత మంది మంత్రులు సహకరించారని, దీంతోనే రాష్ట్ర విభజన జరిగిందని ఆయన వివరించారు. చిరంజీవి భాజపాలో చేరడం లేదని ఆయన స్పష్టం చేశారు.

ఓర్వకల్లులో పెద్ద ఎత్తున పరిశ్రమలు రాబోతున్నాయని టి.జి.వెంకటేష్ చెప్పారు. 2014 లో రాష్ట్రంలో తెదేపా అధికారంలో ఉన్న సమయంలో ఓర్వకల్లు మిగతా 2లో

### విజయ డైయరీ డైరెక్టర్ల ఎన్నికలు

## వాయిదా

6లో

- కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత
- భారీగా మొహరించిన పోలీసు బలగాలు
- శాంతిభద్రత సమస్య అంటూ వాయిదా వేసిన ఎండి
- ఎన్నిక అక్రమమంటూ కార్యాలయం ఎదుట బైఠాయించిన భూమా వర్గం
- పోలీసులకు-భూమా వర్గీయుల మధ్య తోపులాట



కార్యాలయం వద్ద ఉద్రిక్తత దృశ్యం

### ప్రతి నెల మూడో శనివారం

## స్వచ్ఛాంధ్రా-స్వచ్ఛ దివస్

- ఎంఎస్ఎంఈ సర్వేను వేగవంతం చేయండి
- రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను నెలఖరులోపు పరిష్కరించాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ నుంచి స్వచ్ఛ దివస్, హౌసింగ్, రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్, ఉపాధి హామీ తదితర అంశాలపై స్పెషలాఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష మిగతా 2లో

## ఇన్చార్జీల పాలనలో ప్రజల ఇక్కట్లు

- మూడు వారాలుగా ఎస్సై లేని పోలీస్ స్టేషన్
- మండల అభివృద్ధి అధికారి, విద్యుత్ సబ్‌స్టేషన్, హౌసింగ్, మేజర్ గ్రామపంచాయతీ ఈవో స్థానాల్లో ఇన్చార్జీలే..

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** సుమారు 60 వేల జనాభా గల అతి పెద్ద మండలం చాగలమర్రి మండలంలో దాదాపు అన్ని కార్యాలయాలుఅధికార ఇన్చార్జిల పాలనలోనే కొనసాగిస్తున్నారు. చాగలమర్రి మండలం ప్రధాన కార్యాలయాల్లో మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, విద్యుత్, హౌసింగ్ కార్యాలయాలతో నిత్యము ప్రజలకు అవసరత ఉండే కార్యాలయాలు ఇందులో స్థానిక పోలీస్‌స్టేషన్కు మూడు వారాలుగా మిగతా 2లో



చాగలమర్రి పోలీస్‌స్టేషన్ దృశ్యం

సూర్య

శనివారం | 18 జనవరి 2025

# నెరవేరుతున్న హక్కుల ఐక్యవేదిక డిమాండ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ అప్పట్లోనే కొన్ని పరిశ్రమలకు స్థలాలు కేటాయించారని ఆయన వివరించారు. 2024లో జరిగిన ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఓర్వకల్లు పారిశ్రామిక వాడకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని ఆయన చెప్పారు. 300 ఎకరాల్లో డ్రోన్ హబ్‌తో పాటు 14వేల కోట్ల రూపాయలతో సెమికండక్టర్ల పరిశ్రమ రాబోతోందని, ఇదంతా భారీ పరిశ్రమల మంత్రి టి.జి.భరత్ చొరవతోనే సాధ్యమవుతోందని ఆయన తెలిపారు. త్వరలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్రాజెక్టు కూడా ఓర్వకల్లులో రాబోతోందని ఆయన చెప్పారు. ఇప్పటికీ ఓర్వకల్లు వద్ద డిఆర్‌డిఓ ప్రాజెక్టు పని చేస్తోందని ఆయన చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయబోతోందని, దీంతో ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలంగాణా నుండి విభజన చట్టంలో పేర్కొన్న ప్రకారం ఆస్తులు, భవనాలను ఇవ్వాలని టి.జి.వెంకటేష్ డిమాండ్ చేశారు. తెలంగాణా ఇప్పుడు ఆర్థికంగా అభివృద్ధి చెందిందన్న ఆయన ఆర్థికలోటు ఎక్కువగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలబడేందుకు ఆస్తులు, భవనాల్లో వాటాలు ఇచ్చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రప్రభుత్వం అండగా నిలబడుతోందని, వేల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తున్నారని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాని మోదీని కలిసి విజ్ఞప్తి చేసిన ప్రతిసారీ సానుకూలంగా నిధులు విడుదలవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి కూర్చుని రెండు ప్రాంతాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కృష్ణా బోర్డుకు బదులుగా కృష్ణాజలాలను సంపూర్ణంగా ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయించాలని, అలాగే రాయలసీమ జిల్లాలకు కృష్ణాజలాలను అందించేందుకు అవసరమైన ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

సంగమేశ్వరం వద్ద ఐకానిక్ బ్రిడ్జి కాకుండా ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించాలని తాను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరినట్లు టి.జి.వెంకటేష్ చెప్పారు. వైకాపా ప్రభుత్వం దీనిపై శ్రద్ధ చూపించలేదని ఆయన విమర్శించారు. ఇక్కడ ఇరిగేషన్ ప్రాజెక్టు కావాలని సుదీర్ఘకాలంగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారని, దీని వల్ల రాయలసీమకు మంచి జరుగుతుందని ఆయన చెప్పారు. రాయలసీమ హక్కుల ఐక్యవేదిక ప్రారంభ సమయంలోనే దీన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సిద్ధేశ్వరం వద్ద అలుగు నిర్మించాల్సిన అవసరాన్ని కేంద్రప్రభుత్వం గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని ఆయన కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాలపై దాడులకు కారకులెవరన్నది తేల్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టి.జి. వెంకటేష్ కోరారు. కారకులను గుర్తించి వారిని అరెస్టు చేయాలని ఆయన సూచించారు. కఠినంగా వ్యవహరించకపోతే దేవాలయాలపై దాడులు చేసిన వారు మరింత ధైర్యంగా భవిష్యత్తులో దాన్ని కొనసాగించే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. దేవాలయాలపై దాడులు చేసిన అంశాన్ని సమగ్రంగా విచారించాలని ఆయన కోరారు.

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం రాయలసీమ హక్కుల ఐక్య వేదిక పోరాడిందని టి.జి. వెంకటేష్ చెప్పారు. గత ప్రభుత్వం ఏకంగా హైకోర్టు ఇచ్చేస్తున్నట్లు ప్రకటించి మొండి చేయి చూపించిదని ఆయన విమర్శించారు. హైకోర్టు ఏర్పాటుపై కొంత మంది న్యాయవాదులు రంగులు పూసుకుని మాట్లాడారని, అందుకే హైకోర్టు ఏర్పాటు కాలేదని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పుడు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తోందని ఆయన చెప్పారు. ఇందులో టి.జి.భరత్ కీలకంగా వ్యవహరిస్తున్నారని ఆయన చెప్పారు. వైసీపీ నుంచి భాజపాలో చేరేందుకు కొంత మంది నేతలు సిద్ధంగా ఉన్నారన్న ఆయన అయితే వారింగా సందిగ్ధతతో ఉన్నారని అన్నారు. చిరంజీవి, పవన్ కళ్యాణ్‌లకు ప్రధాని మోదీతో మంచి అనుబంధం ఉన్న విషయం వాస్తవేనని, అంత మాత్రాన చిరంజీవి భాజపాలో చేరుతారని ఊహించడం సరైంది కాదని ఆయన స్పష్టం చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్యవైశ్యుల పై ఎక్కడ దాడులు జరిగిన సహించేది లేదని మాజీ రాజ్యసభ్యులు టిజి.వెంకటేష్ హెచ్చరించారు.రెండు తెలుగు రాష్ట్రాలలో ఆర్యవైశ్యుల పై ఏ స్థాయిలో ఉన్నవారు దాడులు చేసిన ఉపేక్షించేది లేదని ప్రతిఘటిస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్ స్పష్టం చేశారు.

## పండుగవచ్చే-పైసలు అయిపోయే- పయనం ఎటో..

(మొదటి పేజీ తరువాయి)




వలస వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న వలస కూలీలు

పనులు ఉన్నా.. ఇక్కడి పనులను వదిలేసి వేరేప్రాంతాలకు వలస వెళ్ళడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. పత్తి, వేరుశనగ, వరి, మిరప పంటలను సాగుచేసుకున్న రైతుల కష్టాలు వర్ణాతీతంగా చెప్పవచ్చు. పంట చేతి కొచ్చే సమయంలో కూలీలు లేక రైతుకుంటబ సభ్యులే పొలంపనులు చేసుకుంటూ నానాకష్టాలు, అవస్థలు పడుతున్నారు. ఇక్కడ పనులు పెట్టుకొని వేరే ప్రాంతాలకు ఎందుకు వలస వెళుతున్నారని ప్రశ్నించగా.. ఇక్కడ కూలీ గిట్టుబాటు కాదని.. ఉపాధిహామీ పనికి వెళితే వేతనాలు ఎప్పుడు ఇస్తారో.. ఎప్పుడు వేస్తారో.. తెలియదని వేరే ప్రాంతాలకు వెళ్ళితే రోజుకు వెయ్యి నుండి రెండువేల రూపాయలు సంపాదించుకుంటామని వలస కూలీలు తెలుపుతున్నారు. అలాగే నెలవరకు పనిచేస్తే లక్షలాది రూపాయలు సంపాదించుకుంటామని తెలపడం జరుగుతుంది. కాని రైతుల కష్టాలు మాత్రం వర్ణాతీతంగా చెప్పవచ్చు. అలాగే అగసనూరు గ్రామంలో దాదాపుగా 500కుంటుంబాలు శుక్రవారం గుంటూరుకు బయలుదేరడం జరిగింది.

## ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్రా-స్వచ్ఛ దివస్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఈ నెల 18న కడప జిల్లా మైదుకూరులో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒక థీమ్‌తో మూడో శనివారం పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడంలో అలసత్వం ఉండకూడదన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో పనులు కల్పించాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్‌కు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు వీలుగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్‌కు సంబంధించి రీ సర్వే జరిగిన గ్రామ సభలో వచ్చిన అర్జీలలో కేవలం 60శాతం అర్జీలు మాత్రమే పరిష్కారమయ్యాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. హౌసింగ్‌కు సంబంధించి జిల్లా రాష్ట్రంలో 8వ స్థానంలో ఉందన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో కొన్ని మండలాల్లో పురోగతి బాగుందని, కొన్ని మండలాల్లో మరింత ప్రగతిని సాధించాల్సి ఉందన్నారు. క్యాస్ట్ సర్వేకు సంబంధించి షెడ్యూల్ ప్రకారం జనవరి 20వతేదీలోపు వచ్చిన అర్జీలను పరిష్కరించి సచివాలయాల్లో లిస్ట్ పబ్లిష్ చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, హౌసింగ్ పీడీ చిరంజీవి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న డోన్ ఎంవిఐ టి.క్రాంతికుమార్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి మసోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 18వ తేది శనివారం డోన్ ఆర్‌టిఓ కార్యాలయం నందు నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని డ్రైవర్లు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని డోన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు రమేష్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడునని, డోన్ మరియు ప్యాపిలి పరిసర ప్రాంతాల స్కూల్ బస్సు, ఆటో, ట్రాక్టర్, టాటా మ్యాజిక్, లారీ డ్రైవర్లు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# శ్రీశైలేశునికి పుష్పోత్సవం





**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం క్షేత్రంలో పార్వతీ సమేత మల్లికార్జున స్వామివారికి వైభవంగా పుష్పోత్సవాన్ని నిర్వహించారు.సంక్రాంతి బ్రహ్మోత్సవాల చివరి రోజు స్వామి అమ్మవార్లు అశ్వవాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు.ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభమైన సంక్రాంతి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి.ఉత్సవాల ముగింపులో భాగంగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ అలంకార మండపంలో అశ్వవాహనంపై ఆశీనులను చేశారు. ఉభయ దేవాలయాల ప్రధానా ర్చకులు ప్రత్యేక పూజాది హారతులిచ్చారు.అనంతరం కళాకారుల నృత్యాలతో,డప్పు వాయిద్యాలతో స్వామి అమ్మవార్లకు ఆలయప్రదక్షిణ నిర్వహించారు. ఈ ఉత్సవంలో కళాకారుల నృత్యాలు,విన్యాసాలు,డప్పు వాయిద్యాలు, కోలాటాలు భక్తులను ఆకట్టుకున్నాయి.అశ్వవాహనంపై విహరించిన స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.



**సంప్రదాయ బద్ధంగా పుష్పోత్సవం, శయనోత్సవం :** సంక్రాంతి పర్వదినం రోజున నూతన వధూవరులైన పార్వతీ, మల్లికార్జున స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం,శయనోత్సవం, ఏకాంతసేవ నిర్వహించారు.ఈ సందర్భంగా కాగడాలు, ఎర్రగులాబీలు, తెల్లగులాబీలు, పసుపు గులాబీలు,ఎర్రమందారం, తెల్లమందారం, ముద్దమందారం, నందివర్ధనం,గరుడవర్ధనం, కనకాంబరాలు, సుగ ంధాలు (లిల్లీపూలు),పసుపు చేమంతి, ఊదా చేమంతి,తెల్ల చేమంతి, ఎర్రగన్నేరు, తెల్లగన్నేరు, దేవగన్నేరు, ముద్దగ న్నేరు మొదలైన 20 రకాల పుష్పాలు, బిల్వం, మువం,యాచిపత్రి మొదలైన పత్రాలతో స్వామి అమ్మవార్లకు విశేషంగా అర్చించారు. అలాగే అరటి,తెల్ల ద్రాక్ష,నల్లద్రాక్ష,దానిమ్మ, కమల, యాపిల్, పైనాపిల్,జామ, ఖరూరం మొదలైన 11 రకాల ఫలాలు కూడా నివేదించారు. అనంతరం స్వామిఅమ్మవార్లకు ఏకాంతసేవ నిర్వహించి, శయనోత్సవం నిర్వహించారు. శయనోత్సవం కోసం ఆలయ ప్రాంగణంలోని స్వామిఅమ్మవార్ల శయన మందిరాన్ని విశేష పుష్పాలంకరణ చేశారు.ఆయా పూజా కార్యక్ర మంలో శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు,దేవస్థాన అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్చార్జిల పాలనలో ప్రజల ఇక్కట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సై లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని పలువురు వాపోతున్నారు. చాగలమర్రి మండలం అతి పెద్ద మండలం కావడంతో ఏదో ఒక సమస్యతో పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించాల్సి ఉంది. స్టేషన్ పోలీస్ అధికారి లేకపోవడం వల్ల సమస్యలతో వచ్చే బాధితులకు, అధికారులు లేడని చెప్పడంతో నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.అలాగే మండల పరిషత్ కార్యాలయంలో పనిచేయుచున్న ఎంపీడీవొ విధులు వేరొక చోట చేయడం వల్ల, కార్యాలయంలో ఈవోగా పనిచేయుచున్న అధికారికి సంపూర్ణ బాధ్యతలు అప్పజెప్పడం వల్ల కొన్ని పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. హౌసింగ్ కార్యాలయంలో ఏఈగా పని చేస్తున్న అధికారిని బదిలీ చేయడంతో, సీనియర్ వర్క్ ఇన్స్పెక్టర్కు బాధ్యతలు అప్పజెప్పడం వల్ల జరిగే పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. విద్యుత్ ఏఈగా పనిచేస్తున్న ఎ ఈ ఆళ్లగడ్డకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఈయన నియమించకపోవడంతో రైతులకు విద్యుత్ సరఫరా చేసే విషయంలో ఆటంకాలు ఎదురవుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. మేజర్ గ్రామ పంచాయతీ పరిపాలనాధికారి హఠాన్మరణం చెందడంతో ఆయన స్థానంలో ఇంతవరకు రెగ్యులర్ ఈవోను నియమించకపోవ డంతో మేజర్ గ్రామపంచాయతీలో పనులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాధితులు వాపోతున్నారు. కార్యాలయాల్లో ఇన్చార్జిల వ్యవస్థను తొలగించి, రెగ్యులర్ అధికారులను నియమిం చాలని ప్రజల ఇబ్బందులను తీర్చాలని పలువురు కోరుతున్నారు.

# దేశ భాషలందు తెలుగు లెస్స అన్న ఆంధ్రభోజ్యుడు



**నివాళులర్పిస్తున్న యాదవ సంఘం నాయకులు**

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** దేశ భాషలందు తెలుగు లెస్స అని తెలుగుపై మక్కువ చూపిన ఆంధ్రబోజ్యుడు, విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణ దేవరాయలని యాదవ సంఘం నాయకులు అన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు 504వ జయంతిని అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో పట్టణంలోని సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు రఘురాముడు యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల తండ్రి, తాత, ముత్తాతలు యాదవులు మహా భారతంలో వరాహ పురణంలో యధువంశం వారమని చెప్పుకొచ్చారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో మహా మంత్రి తిమ్మరసులు ద్వారా వేయించిన కహళ్యీ గ్రామ శాసనంలో యాదవ కులంలో సూర్యుడి లాంటి వాడని వేయించారు. శ్రీకృష్ణదేవరాయలు, వారి తమ్ముడు అచ్యూత దేవరాయలు తాత, ముత్తాతలు యాదవులని, మా ముత్తాత యాదవ కులంలో పుట్టిన గొప్పవారని, యధుకుల తిలక అని గయలో శాసనం వేయించారు. దేవరాయలు కాలంలో తన సొంత కవి తిమన్న గారు, ద్వపరయుగంలో ఆ నాడు శ్రీకృష్ణ పరమాత్మ యాదవ వంశంలో పుట్టారు. ఆ శ్రీ కృష్ణ పరమాత్మ శ్రీకృష్ణ దేవరాయలుగా నేడు కలియుగంలో యాదవ వంశంలో పుట్టారని స్పష్టంగా పారిజాత పహారణంలో వ్రాసారు. ఎందరో కవులు శ్రీకృష్ణ దేవరాయలులను యాదవ కులంలో పుట్టారని వ్రాసారు. చరిత్రలో ఎందరో చరిత్రకారులు సైతం విజయనగర సామ్రాజ్యం యాదవ రాజులది. భారత దేశ ప్రభుత్వ పురావస్త శాఖ ఆధారాలలో విజయనగర సామ్రాజ్యం యాదవ రాజులదని హరిహరరాయులు, బుక్కారాయులు, శ్రీకృష్ణదేవరాయలు, అచ్యూత దేవరాయలు, ఇలా అందరూ యాదవ రాజులని స్పష్టంగా రాశారని అన్నారు. ఈ చరిత్రను కొందరు వక్రీకరణ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగేశ్వరరావు యాదవ్, యల్లయ్య యాదవ్, స్వామి యాదవ్, నాగేష్ యాదవ్, లోకేష్ యాదవ్, రాఘవేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో అనాధ బాలలను తీర్చిదిద్దిన సంఘమిత్ర

**– 19న 31వ వార్షికోత్సవ సంబరాలు**



**సంఘమిత్ర 31వ వార్షికోత్సవ పత్రికను విడుదల చేస్తున్న సభ్యులు**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**దాతల సహకారంతో సంఘమిత్ర సంఘంలోని అనాధ బాలలను చేరదీస్తూ ఎందరినో తీర్చిదిద్ది వారికి బాసటగా నిలిచి నేడు 31వ వార్షికోత్సవాన్ని దిగ్విజయంగా జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమని సంఘమిత్ర అధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి చిలుకూరి శ్రీనివాసరావు, శ్రీనివాసపాండే తదితరులు అన్నారు. శుక్రవారం సంఘమిత్ర కార్యాలయ సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 31సంవత్సరాలుగా నిరంతరం సమాజ శ్రేయస్సులో మొదటి వరుసలో ఉన్న సంఘమిత్ర అనేక కార్యక్రమాలు చేస్తున్నదని అన్నారు. బడుగు, బలహీన, అణగారిన పేద ప్రజల బాలలకు తోడుగా ఉంటూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపి సమాజంలో గౌరవాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రథమనందిలోని వైయస్సార్ కల్యాణ మండపంలో సంఘమిత్ర వేడుకల సంబరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రాంత సహసేవా ప్రముఖ్‌రాఘవేంద్ర, ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్త, తదితరులు పాల్గొంటారని తెలిపారు. సంఘమిత్ర విద్య, వైద్యం, సమాజం, స్వావలంబన అనే నాలుగు అంశాలపై గత 31 ఏళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. సాంప్రదాయాలు మరిచిపోకుండా అమ్మ చేతి గోరుముద్దలు, భోగిపండ్లు, వినాయక విగ్రహ ఏర్పాటు తదితర వేడుకల్లో సంఘమిత్ర విద్యార్థులు తమ ప్రతిభ చాటుకుంటున్నారన్నారు. గత 12ఏళ్లుగా దాదాపు 40 చెంచుగూడెంలలో సంచార వైద్యశాల ఏర్పాటు చేసి ఇప్పటికి 12వేల మందికి వైద్య సహాయం అందించామన్నారు. పేదల వివాహాలు, శుభకార్యాలకు తమవంతు సహాయంగా స్టీల్ గ్లాసులు, స్టీల్ ప్లేట్స్ ఉచితంగా అందిస్తూ కార్యక్రమం అయిపోయిన తరువాత తిరిగి తీసుకుంటామని ఎవరైనా ఈ అవకాశాన్ని ఉపపయోగించుకోవాలని కోరారు. సంఘమిత్ర నిరాశ్రయ వసతి గృహంలో దాదాపు 80మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో స్థిరపడి సంఘమిత్రకు సహకారాలు అందిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి నాటి నుంచి నేటి వరకు గత రెండేళ్లుగా 10లీటర్ల పాలు సంఘమిత్ర విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను గుర్తించి జీవనోపాధికై కుట్టుశిక్షణా తరగతులు నిర్వహించి కుట్టుమిషన్లు అందించి చిరువ్యాపారులకు తోపుడు బండ్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మహేశ్వరరెడ్డి, విజయశ్రీ, వెంకటేశ్వరి, చింతలపల్లె వాసు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లపు ఊట ధ్వంసం – కేసు నమోదు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాటసారా తయారి కేంద్రాలపై దాడులు నిర్వహించి సారా తయారికి సిద్దంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ కిషోర్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఎక్సైజ్ శాఖ జిల్లా ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ సమీప అటవీ ప్రాంతం పావురాల గుట్ట ప్రాంతంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాటుసారా తయారికి కేంద్రమైన సిద్దాపురం గ్రామం, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. నాటుసారా తయారి కేంద్రాలపై దాడులు నిర్వహించి సారా తయారికి సిద్దంగా ఉన్న 1300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేశామన్నారు. సారా తయారిని జీవనోపాధిగా ఎంచుకోకుండా సమాజంలో గౌరవంగా ఉండే వృత్తిని జీవనోపాధిగా ఎంచుకొని సమాజంలో ఉన్నతంగా జీవించాలన్నారు. సారా వల్ల గ్రామంలో శాంతిభద్రతలు దెబ్బతినే అవకాశం ఉందని, దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలలో ప్రశాంత వాతావరణ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా గ్రామాల ప్రజలపై , ప్రధానంగా గ్రామ ప్రథమ పౌరులపై ఉందన్నారు. సారాను నిర్మూలించేందుకు ఆయా గ్రామాలకు చెందిన వారు సహకరించాలని, ఎవరైనా సారా తయారికి, అమ్మకం, రవాణాకు పాల్పడితే సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్‌షిప్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి



**పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఫిరోజ్, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఏపీఎస్ఎస్‌డీసీ ఇంటర్ షిప్ ప్రోగ్రాం ద్వారా యువతకు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమలలో ఇంటర్ షిప్ అవకాశాలు కల్పిస్తున్నట్లు నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ తెలిపారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఫిరోజ్‌తో పాటు జిల్లా ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సుబ్బన్న, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ప్రముఖ టాప్ 500 కంపెనీల్లో కోటి మందికి నైపుణ్యాలు కల్పించేందుకు ఈ స్కీం ఉద్దేశించిందని అన్నారు. రూ.800 కోట్లతో ప్రారంభించారని అన్నారు. విద్యార్హతలు పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీఫాంసీ, బీబీఏ, తదితర విద్యార్హతలు ఉండాలని అన్నారు. 12 నెలల కాల వ్యవధి ఉంటుందని, 20 నుంచి 21 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంత వివరాలకు సెల్ –6300324076, 8297812530 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# శ్రీచంద్రశేఖర స్వామి కాళికాంబ దేవి ఆలయ పల్లకీ చతుర్ధ వార్షికోత్సవం



**వార్షికోత్సవంలో పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ ప్రాంతంలో వెలసిన శ్రీకాళికాంబ చంద్రశేఖర స్వామి ఆలయ చతుర్ధ వార్షికోత్సవం పల్లకీ నిర్వాహకుడు, సేవకుడు అంబరీష్, వారి మిత్ర బృందం నిర్వహణలో ఏర్పాటు చేసిన పల్లకీ చతుర్ధ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకాళికాంబ అమ్మవారికి, శ్రీచంద్రశేఖరస్వామి వార్లకు వైభవంగా పూజాదికాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, వాసవి సేవాదళ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బింగుమళ్ళ శ్యామ్ సుందర్‌గుప్త ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ, సేవకులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అర్చకుల వేద మంత్రాలతో పూజాదికాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆరవేటి వాసు, విజయ్, ఉపేంద్ర, రమేష్, మల్లికార్జున, పల్లె సుబ్బయ్య, ఇసుక చాంద్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంవత్సరాలనే పరిగణనలోకి తీసుకోవాలి



**డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయుల బదిలీల్లో విద్యాసంవత్సరాలనేఉ పరిగణనలోకి తీసుకోవాలని ఎస్టీయూ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.గోకారి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్ప కోరారు. శుక్రవారం కడప ఆర్‌జేడీగా బాధ్యతలు చేపట్టిన కె.శ్యామూల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అపరిష్కృతంగా ఉన్న విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతుల్లో హెచ్ఎం, ఎంఈవోలకు పదోన్నతులు ఛానల్ పెంచాలన్నారు. గ్రేడ్–1 హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలన్నారు. జీవో నెంబర్ 117ను రద్దు చేయాలన్నారు. లాగ్ పోస్టులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడంతోపాటు ఆయా పోస్టులను బదిలీల్లో ఖాళీలుగా చూపి భర్తీ చేయాలన్నారు.

# కౌలురైతులను ఆదుకోవాలి



**బ్యాంక్ మేనేజర్‌కు వితిపత్రం అందిస్తున్న సిపిఐ**

**కోసిగి మేజర్ న్యూస్:** కౌలురైతుల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకో వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యా క్షులు మబ్బు అంజినయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో తాలుకా రైసింగ్ అధ్యక్షులు గోపాల్ ఆధ్వర్యంలో భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్‌కు వినితిపత్రం అందజేశారు. భూమి యజమానులతో ఎంతో కొంత భూమిని కౌలుకు తీసుకొని కౌలురైతులు పంటలను సాగుచేసుకుంటున్నారన్నారు. కౌలు రైతులు కౌలు చెల్లిస్తూ లక్షల్లో పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తున్నారన్నారు. ఇలాంటివారికి పంట చేతికొచ్చిన సమయంలో గిట్టుబాటుధర లేక అప్పులపాలై ఊరు–వాడ వదిలి వలస వెళుతున్నారన్నారు. అలాగే కొంతమంది కౌలురైతులకు గుర్తింపుకార్డే లేదన్నారు. అలాంటి రైతులను గుర్తించి మేనేజర్‌లు రైతులకు సహాయం చేయాలని కోరారు. దీనిపై మేనేజర్ స్పందిస్తూ అలాంటి వారికి తమవంతు సహాయసహకారం అందిస్తామని చెప్పడం జరిగిందన్నారు. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని స్టేట్‌బ్యాంక్ మేనేజర్‌కు అందజేశారు. రైతులు రోశయ్య, ఈరన్న, తాయప్ప పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ కోలుకోలేక యువకుడు మృతి



**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రం గోనెగండ్ల కు చెందిన బోయ రమేష్(33) అనే యువకుడు చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం తెల్లవారు జామున మృతిచెందినట్లు సీఐ గంగాధర్ తెలిపారు. మృతుని బంధువులు తెలిపిన వివరాల మేరకు గోనెగండ్లకు చెందిన బోయ రమేష్కు భార్య సుజాత, కుమారుడు, కుతూరు ఉన్నారు. రమేష్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం గడుపుతున్నారు. అయితే ఈనెల 13వ తేదీ రాత్రి గోనెగండ్లలోని బీసీ కాలనీలో తమ బంధువుల ఇంట్లో భోజనం చేసి ఇంటికి వెలుతున్నాడు. ఈ క్రమంలో హెచ్. కైరవాడి గ్రామానికి చెందిన ఉప్పరి అశోక్, గోనెగండ్లకు చెందిన గోపాల్ అతిగా మద్యం సేవించి హెచ్. కైరవాడి గ్రామానికి బైక్పై వెగంగా వెలుతూ బైకును అదుపు చేసుకోలేక బ్యాంక్ సమీపంలో నడుచుకుంటూ వెలుతున్న రమేష్ను ఢీకొట్టారు. రమేష్ను వేగంగా ఢీకొనడంతో రమేష్ పైకి ఎగిరి రోడ్డుపై పడ్డాడు. దీంతో రమేష్ తలకు తీవ్ర గాయమై తీవ్ర రక్తస్రావం జరిగింది. గమనించిన స్థానికులు రమేష్ను గోనెగండ్ల ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం తెల్లవారు జామున మృతిచెందినట్లు సీఐ తెలిపాడు. మృతుని భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపాడు.

# జాతర చుట్టేద్దాం.. రారండి




- ఆడపడుచుల ఆనంద హేల
- రైతన్నలకు సంబరాలు .. పనిముట్లు లభ్యం
- యువతకు క్రీడలతో ఉత్తేజం
- నోటి చప్పరింపకు చిన్నారులకు మిఠాయిలు .. బొమ్మలు
- ఆందరిని ఆహ్లాదం పరిచే ఎగ్జిబిషన్

**మ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నెల రోజుల జాతర ఎమ్మిగనూరులోఆరంభంయ్యింది.. ఇంకేందుకు ఆలస్యం ఓసారి చుట్టేద్దాం రారండి.. పుష్యమి మాసంలో శ్రీ నీలకంఠేశ్వరస్వామి రతోత్సవం సందర్భంగా ఇంటింటా ఆడపడుచుల ఆనంద హేల.. పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో ప్రతిఇంట జాతర సందడే.. సందడి.. ఇంటికొచ్చిన ఆడపడుచులకు పసుపు , కుంకుమతో పాటు చేతికి గాజులు వెయ్యించడంలో ఇక్కడ మహిళల్లో ఓ ఆనందం కనబడుతుంది.. తమ పిల్లలకు ఆట బొమ్మలు, మిఠాయిలు ఇప్పించడంలో ఇంకా వారిలో అమిత సంతోషం.. ఎమ్మిగనూరు జాతర సందర్భంగా రైతు సంబరాలు వృషభ రాజుల బండలాగుడు పోటీలు హౌరా హౌరా అనే కేరింతల మద్య నాలుగు రోజుల పాటు నిర్వహన ఎంతో ఉత్సాహాన్ని అన్నదాతలో కలిగిస్తుంది. వ్యవసాయ పనిమిట్లు కొనాలన్నా జాతర ఎంతో ఉపయోగ పడుతుంది రైతులకు అనే చెప్పవచ్చు. పశుసంపద క్రయ విక్రయాలు జాతరలో లభ్యతగా అందివస్తాయని రైతులకోసం పవ్వుల జాతర కూడా ఉంటుంది.. ఇక జాతరకు మండలం ( 41) రోజుల ముందే క్రికెట్ పోటీలు ఆరంభం అవ్వడం తేరురోజు ముగింపుతో యువత ను ముందే జాతర కళ్లు చెదిరేలా బౌండరీలు దాటే సిక్స్‌లు, ఫోర్లు ఆకాశమే హద్దు ఆడే క్రీడాస్ఫూర్తి కనిపిస్తుంది.. మహారథం అయిన మరుసటి దినం జూనియర్ కళాశాల వేదికగా సాకర్ క్రీడ అయిన ఫుట్‌బాల్ ఓ మహాఘట్టంగా క్రీడాకారులు ఆస్వాదిస్తారు.. అంతరాష్ట్రాల ఆటల పోటీల నుండి ఫుట్‌బాల్ నైజీరియా లాంటి దేశాలు పాల్గొంటాయి అంటే ఎంత ప్రాముఖ్యత లబిస్తుందో అద్దం పడుతుంది.. వాలీ బాల్, టెన్నీస్ , కబ్బాడీ పోటీలతో యువతను ఉగ్రూతలు ఊగించడమే కాక క్రీడా స్ఫూర్తి కలిగేలా ప్రేరణ అందుతుంది. ఇక్కడ ఆడే ప్రతి క్రీడ అంతరాష్ట్ర క్రీడా జట్లు పాల్గొనడం హర్షించదగ్గ విషయం. ఇక జానపద సంపద ఉట్టిపడేలా పాడుదాం రండి లాంటి కార్యక్రమాలతో పాటు మూడు రోజులు మున్సిపల్ ఓపెన్ థియేటర్ నందు పౌరాణిక నాటక ప్రదర్శనలు అదరహో అనిపిస్తాయి.. ఇలా 5 రోజుల పాటు అన్ని కార్యక్రమాలు నిర్వహన అధికారులు, ప్రజాప్రతినిధులు చురుకుగా ఉత్సవాలను విజయవంతం చెయ్యడానికి తలమునకలు కావాల్సిందే.. పోలీసులది ఇందులో కీలక పాత్రనే అని చెప్పవచ్చు ఎక్కడా కూడా అవాంచనీయ సంఘటనలు జరుగకుండా రక్షణగా కనీసం 20 రోజులు జనాలతో కలిసి ఉండాల్సిందే.. ఇందాక చెప్పినవి .. చేసేది అంతా ప్రదాన ప్రాంతాలైన ఇండోర్ స్టేడియం..జూనియర్ కళాశాల ప్రాంగణ ం, మాచాని సోమప్ప బాలికల కళాశాల, వీవర్స్ కాలనీ మైదానంలోవి మాత్రమే ..

**ఇక జాతరలోకి వెళ్దామా..**

ఎమ్మిగనూరు పట్టణ నలుమూలల నుండి జాతరలోకి రావడానికి ముందుగా సోమేశ్వర టాకీస్ కూడలి చేరుకోవాలి అక్కడ అందరిలో ఉత్సాహం నింపే ఎగ్జిబిషన్ అంతా గోలగోలగా సాగుతూ కనిపిస్తుంది.. తేరు బజారుకు చేరుకునే ముందే ఇంటి అలంకరణ కోసం పూల తోరణాలు, పూల తొట్లు అమ్మకాలతో జాతర ప్రాంగణంలోకి చేరుకుంటాం.. తేరు బజారులో రెండేసి లైన్ల దుకాణాలు వెలసి ఉంటాయి .. చూడ్డానికి రెండు కళ్లు చాలవు కాని చుట్టేద్దాం మరీ.. తేరుకు సమీపంటో ముందుగా ఆడపడుచులు కుంకుమ , పసుపు అందుకొని మహారథాన్ని పూజించి వారికి ఇష్టం అయిన పుట్టింటి గాజులు కొనుగోలు చెయ్యడం జరుగుతుంది.. అక్కడ జిగేల్ మనే వెలుతురులో చూడ ముచ్చటగా కనిపించే గాజులు చేతులకు తొడుక్కున్న తర్వాత ఆ ఆనందం వేరబ్బా.. ఇక తమ పిల్లలకు అనేకంగా కనిపించే ఆటబొమ్మలు ఇప్పించడం.. అవసరం ఉన్న మేరకు ఇంటికి ఉపయోగ పడే వస్తువులు కొనడం ముగిశాక ఇంటికెళ్లే దారిలో మిఠాయి అంగళ్లపై ఓ లుక్కేసి తినుబండారాలు తీసుకెళ్లడం జరుగుతుంది..

**ఏది కోనాలన్నా జాతర ఉందిగా ..**

గృహోపకరణలు ఏది కొనాలన్నా ఎందుకు జాతర వస్తుందిగా అని ముందే సిద్ధం అయవుంటారు ఎమ్మిగనూరు వాసులు.. ఎమ్మిగనూరు జాతరలో అభించని వస్తువు అంటూ ఏదీ ఉండదు .. పెద్ద ఎత్తున తరలి వచ్చె వ్యాపారులతో దాదాపు 100 కు పైగా అంగళ్లు నెలకొల్పుతారు.. రాగి, ఇత్తడి, స్టీల్, సిల్వర్ ఫైబర్ వస్తువులు ఈజాతరలో లభ్యం అవుతుంటాయి వాటిని అవసరాల మేర కొనుగోలు చేసుకుంటారు..

ఇక పీటలు, రోకళ్లు, చపాతీపలకలు, రొట్టేపలకలు అంతా కలపతో తయారి అయిన వాటిని కొనుగోలు చేసుకుంటారు. ఇక పింగాని వస్తువులు, కారుచైకగా అందించే స్టీలు వస్తువులు అన్నీ ధరలు అందుబాటులో ఉంటాయనే నమ్మకంతో జాతర వరకు ఏది కొనాలన్నా ఎదురు చూడటం ఎమ్మిగనూరు ప్రాంత వాసులకు పరపాటిగా వస్తున్న ఆచారం .. ఇక పోతే తిండి ప్రియులకు కడ్డీలకు పెట్టి బొగ్గులపై కాల్చిన మాంసం.. రాయలసీమ స్పెషల్ ఉగ్గాని , చెరుకు గడలు, కలెంగర పళ్లు అందుబాటులో ఉంటాయి.. మహా శివరాత్రి వేడుకలు ముగిసే వరకు తురుకు సమీపంలో మీఠాయి గోవిందరాజుల మిఠాయి దుకాణంలో వేడివేడి జిలేభి, ఉల్లి పకోడ అదరమో అనిపించడం.. కరకరలాడే రుచులతో అనందంగా జాతర ముగుస్తుంది..


ఎద్దుల బలప్రదర్శన


కబడ్డీ ఆడుతున్న దృశ్యం


రైతుల పనిముట్లు


ఇంటి వస్తువులు


గాజులు దరిస్తున్న దృశ్యం


ఫుట్‌బాల్ ఆడుతున్న దృశ్యం

## సీఎం సహాయ నిధి పేదలకు వరం..

### - ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** సీఎం సహయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే చేతులమీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరికి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గం పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులైన మేకల పెద్దలాలుకు రూ.1,11,900లు, సంగాల ఆనందమ్మకు రూ.30,700లు, షేక్ అప్సర్‌కు రూ.37,700లు, అంగడి సుభాష్ చంద్ర బోస్‌కు రూ.30,200లు, కురువ పెద్ద రంగస్వామికి రూ.77,900లు, మాధవికి రూ.36,700లు మొత్తం నగదు. రూ.3,80,000లు అందజేశారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్

ఆర్థిక సహాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్‌కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, బి.టి. గోవిందు, కడవల సుధాకర్, తిమ్మయ్య చౌదరి, సందోలి రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం ఖాతాదారులు ఈకేవైసి చేయించుకోవాలి – సి.ఈ.ఓ

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన దొర్నిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని డబ్ల్యు గోవిందిన్నె, డబ్ల్యు కొత్తపల్లె , చాకరాజువేముల, క్రిష్టిపాడు గ్రామాలలోని రైతులందరూ ఈకేవైసి చేయించుకోవాలని ఇంచార్చి ఛైర్ పర్సన్ అమర్నాథ రెడ్డి తెలిపారు. అనంతరం సి.ఈ.ఓ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఇప్పటికి సహకార సంఘంలో ఈకవైసి 90శాతం పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. మిగిలిన ఖాతాదారులు కూడా ఈకేవైసి చేయించుకోవాలని ఆయన కోరారు. సహకార సంఘంలోని సభ్యులందరూ తప్పనిసరిగా వారివారి గ్రామ సచివాలయాల్లో సచివాలయ సిబ్బందిని కలిసి ఈకేవైసి చేయించుకోవాలని సహకార సంఘం సభ్యులను కోరారు. అఫిషియల్ పర్సన్ ఇంచార్జి అమర్నాథ రెడ్డి, సి.ఈ.ఓ హర్షవర్ధన్ రెడ్డి, స్టాఫ్ చిన్నయ్య, షరీఫ్ , అటెండర్ నరసింహుడు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ అయిపోతే "అష్ట కష్టాలే"

- వినియోగదారుల సమస్యలు పట్టించుకోని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు
- భారత్ గ్యాస్ ఏజెన్సీవైపు కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఉన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, సిబ్బంది గ్యాస్ వినియోగదారుల సమస్యలు ఏమాత్రం పట్టించుకోకుండా పెడచెవిన పెడుతున్నారని గృహా గ్యాస్ వినియోగదారులు వాపోతున్నారు. వంట గ్యాస్ అయిపోవడంతో వంట నిమిత్తం నిండు సిలిం డర్ రెగ్యూలేటర్‌కు పెట్టగా పట్టడం లేదని, గ్యాస్ లీక్ అవుతుందని నిర్వాహ కులకు, సిబ్బందికి ఫిర్యాదు చేసిన, ఫోన్లు చేసి చెప్పిన ఏమాత్రం స్పంది ంచడం లేదని, సిలిండర్‌ను మార్పు చేయమని డెలవరీ బాయ్‌కి పలు మార్లు ఫోన్ చేసినా ఇదిగో అదిగో అని దాట వేస్తున్నారేతప్ప ఇంతవరకు వం ట గ్యాస్ సిలిండర్‌ను మాత్రం మార్చలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులు చేసిన వెంటనే స్పందించాల్సిన గ్యాస్ ఏజెన్సీ నిర్వాహ కులు,సిబ్బంది పలు మార్లు ఫోన్లు చేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు, కాలనీ ప్రజలు




తెలిపారు. ఎస్సీ కాలనీలో వంట గ్యాస్‌సిలిండర్ అయిపో యిన, సమస్య వచ్చిన అష్ట కష్టాలు పడాల్సిందేనని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. డెలవరీ బాయ్‌కి అనేకసార్లు ఫోన్లు చేసిన స్పందించరన్నారు. భారత్ గ్యాస్ ఏజెన్సీలపై తనిఖీలు చేయాల్సిన సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో నిర్వాహకులు, సిబ్బంది ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు పలు రకాలుగా ఆరోపిస్తున్నారు. ఏదైనా నష్టం వాటిల్లితే బాధ్యులు ఎవరని కాలనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలుగుదేశం పార్టీ అంటేనే రైతుల ప్రభుత్వం


గోకులం షెడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గిత్త, టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర

- ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా మెగా బ్లడ్ డోనేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- గోకుల షెడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గిత్త, టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జీ మాండ్ర

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీనని, టీడీపీ అంటేనే రైతుల ప్రభుత్వమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డిల అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో ప్రభుత్వ రాయితీతో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్ల ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త, టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్రలు హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి, రాయలసీమ రైతుల సంక్షేమం కోసం సాగునీరు అందించేందుకు గోదావరి నుంచి నీటి జలాలను బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు మళ్లించే బృహత్తర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఆ నీళ్ళ మళ్లింపుతో రాయలసీమ రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని వారు అన్నారు. రైతులకు అండగా ఉంటున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని, వారికి ఏలాంటి సహాయ, సహకారాలు కావాలన్నా కూటమి ప్రభుత్వం అండగా ఉంటూ రైతుల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అలాగే పాడి పరిశ్రమల అభివృద్ధికి, రైతుల జీవన విధానం మెరుగు పరచడానికి, పశు సంపద అభివృద్ధి చేసుకోవడానికి గోకులం షె డ్లు ఉపయోగపడతాయని వారు తెలిపారు. గత ప్రభుత్వం రైతులను విస్మరించి కనీసం పశువుల కోసం ఏలాంటి అవకాశాలు కల్పించకుండా నానా ఇబ్బందులు పెట్టిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు అండగా ఉండేందుకు శ్రీకారం చుట్టిందని వారు అన్నారు. పశువులు, గొర్రెలు వ్యాధుల భారీనపడకుండా ఉండేందుకు ఉపాధి హామీ పథకం ద్వారా రాయితీతో రైతులకు పశువుల షెడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇంకా ఎంతో మంది వెనుకబడిన వారు ఆశక్తి ఉంటే మాదృష్టికి తీసుకు వస్తే వారికి గోకులం షెడ్లు మంజూరు అయ్యేలా చూస్తామని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు అన్నారు. అంతే కాకుండా ప్రతి రైతు, ప్రతి పేదవాడు, బడుగు, బలహీన వర్గాల వారు ఆర్థిక అభివృద్ధిలో ఎత్తుకు ఎదగడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతుందని వారు అన్నారు. నేడు జరిగే తెలుగువారి ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నందికోట్కూరు పట్టణంలో వెంకటేశ్వర కళ్యాణ మండపం (అల్వాల సత్రంలో)లో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని నందమూరి అభిమానులు, బాలకృష్ణ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో గోపీకృష్ణ, ఈవోఆర్డీ సంజన్న, వెటర్నరి ఏడీ రామాంజి నాయక్, పీఆర్ఏఈ బషీర్, డిప్యూటీ తహసీల్దార్ నాగన్న, ఏపీవో గౌరిబాయి, పశువైద్యాధికారి రాగసంధ్య, మండల వ్యవసాయాధికారి కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు, బీసీ కమిటీ ఛైర్మన్ పరమేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం, టీడీపీ మండల కన్వీనర్, బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జి గిరీశ్వరరెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, గంగాల పెద్దన్న, మద్దూరు సుధాకర్, టిక్కిలి శ్రీనివాసనాయుడు, శివరామిరెడ్డి, దేవసహాయం, వెంకటేశ్వరరావు, రవీ యాదవ్, వేణుగోపాల్‌రెడ్డి, స్వరోత్తమరెడ్డి, కృష్ణారెడ్డి, రసూల్, అబ్దుల్ రవూఫ్, శేఖర్‌గౌడ్, ఎంపీఆర్‌పీఎస్ నాయకులు ప్రసాద్, సంపత్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ఆహ్వానం


ఆహ్వానపత్రికను అందజేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో ఈ నెల 21, 22వతేదీల్లో జరుగుతున్న గ్రామదేవతల దేవర ఉత్సవాలకు రావాలని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు గ్రామ పంచాయతీ సర్పంచ్ గౌరవ సలహాదారుడు బోడిబండ హనుమంతు ఆహ్వానపత్రికను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఉత్సవాలకు హాజరుకావాలని కోరినట్లు తెలిపారు. అందుకు శ్రీదేవమ్మ సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జగన్నాథరెడ్డి, వైసీపీ కార్యకర్తలు రంగనాయకుడు, సురేష్ పాల్గొన్నారు.

## బీసీల భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌లోనేపై రౌండ్‌టేబుల్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావుయాదవ్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** బీసీల భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌లో అనే అంశంపై శుక్రవారం నగరంలోని బీసీ భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావుయాదవ్, జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాస్, కేంద్రస్థాయి నాయకుడు కర్రీవేణుమాధవ్, ధనుంజయ ఆచారి, పోతురాజు రవికుమార్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.నాగేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వ స్థాయిలో మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. బీసీలు అన్ని రంగాల్లో ఎదిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యమ ఫలితంగానే బీసీలకు రక్షణ చట్టం తెస్తానని సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించారన్నారు. బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించాలి

### – టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కీ.శే.నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని శనివారం కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించాలని కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్లు పంపిణీ చేసే కార్యక్రమాలు నిర్వహిం చాల న్నారు. ఎన్టీఆర్, ఎన్‌బీకే అభిమానులు పాలు పంచుకోవాలన్నారు.

## తెలుగు కీర్తి .పురస్కారానికి కెవి.నాగేశ్వరయ్య ఎంపిక



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు నివాసి, ప్రముఖ కవి, రచయిత, కళాకారుడు, ప్రవచనకర్త శివశ్రీ కెవి.నాగేశ్వరయ్య తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ, జాతీయ సీఈవో కత్తి మండప్రతాప్ అధికారంగా తెలి పారు. ఈ నెల 21న విజయ వాడలో నిర్వహించే కార్యక్రమంలో కెవి.నాగేశ్వరయ్యకు ఈ పురస్కారం అందజేయనున్నారు.

## మూడవ పట్టణ సీఐగా కంబగిరి రాముడు



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అసాంఘిక శక్తులు చట్టాన్ని తమ చేతుల్లోకి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని నూతనంగా మూడవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన సీఐ కంబగిరి రాముడు హెచ్చరించారు. రౌడీయిజం, మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ఆళ్ళగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి ఆయన నంద్యాలకు బదిలీపై వచ్చారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తామని అన్నారు. గతంలో జిల్లాపై ఎంతో అవగాహన ఉందని, ఆళ్ళగడ్డ, నంద్యాల, కర్నూలు రూరల్ సీఐగా, ఎస్ఐగా పని చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ తప్పని సరి ధరించాలి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ తప్పని సరి ధరించాలని కోవెలకుంట్ల సీఐ హనుమంతు నాయక్, ఎస్ఐ మల్లికా ర్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ సర్కిల్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వీటిలో ఏవి లేకపోయినా అలాంటి వారికి జరిమానా విధిస్తామని సీఐ, ఎస్ఐలు హెచ్చరించారు. పలు వాహనాలు 30 గుర్తించి వాటికి జరిమానా విధించడం జరిగిందని అన్నారు. వాహనదారులు తప్పని సరిగా నిబంధనలు పాటిం చాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న సీఐ, ఎస్ఐలు

## నాటుసారా స్వాధీనం

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** శుక్రవారంనాడు డి.ఎస్.డి.ఒ మరియు ఎ.ఈ.ఎస్ నంద్యాల వారి ఆదేశాల మేరకు బనగానపల్లె నందు దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సి.ఐ వర్ధనాదేవి తెలిపారు. అవుకు మండలం రామాపురం నందు తలారి సుంకమ్మ వద్ద 10లీటర్ల సారా మరియు బాలపుల్లయ్య వద్ద మరో 10లీటర్లు , కొలిమిగుండ్ల మండలం తుమ్మలపెంట గ్రామంలో రమేష్ వద్ద ద్విచక్ర వాహనంతోపాటు 60లీటర్ల సారా అదే గ్రామానికి చెందిన సారా అమ్ముతూ పారిపోయిన ఇద్దరిని నాగేంద్ర మరియు వెంకటరాముడుపై కేసు నమోదు చేశామన్నారు. బనగానపల్లె టౌన్ నందు చిన్న ఈరన్న వద్ద 10లీటర్ల నాటుసారా పసుపల తాండా చక్రీబాయ్ వద్ద 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని రిమాండ్‌కు తరలించామన్నారు. అలాగే తుమ్మలపెంట గ్రామంపై నిరంతర దాడులు చేయమని అధికారులు ఆదేశించారని తెలిపారు.

## అ 'పూర్వ' సమ్మేళనం

### – మధుర స్మృతులు అలనాటి జ్ఞాపకాల కోసం మళ్ళీ నేడు


అపూర్వ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వపు విద్యార్థులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల టెక్కె మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 1999 – 2000 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలలో 25 ఏళ్ళ తరువాత అపూర్వ అత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఎక్కెడెక్కడో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ వారంతా పాఠశాల ఆవరణంలో అడుగుపెడుతూనే మధురస్మృతులు, అలనాటి జ్ఞాపకాల కోసం మళ్ళీ నేడు హోదాలను మరిచి ఒకరినొక్కరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఒకరి యోగ క్షేమాలు మరోకరు అడిగి తెలుసుకున్నారు. చదువుకున్న సమయంలో చేసిన అల్లరి పనులను గుర్తుకు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి చదువు చెప్పిన గురువులు విజయభాస్కర్‌రెడ్డి, దస్తగిరి, సుబ్బయ్య, పద్మజ, ప్యారన్స్‌లను ఘనంగా సత్కరించి పాద పూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి విందుభోజనాలు ఆరగించారు. గ్రూపు ఫోటో దిగి కొంగొత్త జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు మున్నంగి రవి, ఇందిరా కుమార్, మహేశ్వరి, దస్తగిరమ్మ, ఎం రవి, వెంకటేశ్వర్లు, సురేష్, లక్ష్మిరెడ్డి, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం | 18 జనవరి 2025

# విజయ డైయిరీ డైరెక్టర్ల ఎన్నికలు వాయిదా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి డైరెక్టర్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. నామినేషన్ల ప్రక్రియలలో కార్యాలయం వద్ద శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందంటూ పోలీసుల సూచనల మేరకు ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ఎండి ప్రదీప్‌కుమార్ ప్రకటించారు. డైరెక్టర్ల ఎన్నికల నామినేషన్లను పురస్కరించుకొని విజయ పాల డైయిరీ వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. డైరెక్టర్ల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలుకావడంతో భూమా వర్గం భారీ సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఎన్నిక అక్రమమంటూ భూమా వర్గం కార్యాలయం ఎదుట భైఠాయించింది. మరో వైపు వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డిలు ఒక హోటల్‌లో బస చేశారు. కార్యాలయం వద్ద పోలీసులకు భూమా వర్గీయులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఒక సమయంలో కార్యాలయంలోకి వెళ్ళేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. తీవ్ర ఉద్రిక్తత నడుమ ఎప్పుడు ఏం జరుగుతుందోనని పోలీసుల విజ్ఞప్తి మేరకు డైయిరీ ఎండి ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తూ ఎప్పుడు ఎన్నికలు నిర్వహించేది వెల్లడిస్తామని ప్రకటించడంతో ఎన్నికల అంశం సద్దుమణిగింది. వివరాల్లోకి వెళ్లితే... విజయ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సమితిలో ముగ్గురు డైరెక్టర్ల ఎన్నికకు శుక్రవారం


భూమా వర్గీయులను కార్యాలయంలోకి రాకుండా అడ్డగించుకుంటున్న పోలీసులు

నామినేషన్ల స్వీకరణకు ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్నికలను అధికార ప్రతిపక్షాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోలీసులు ముందు జాగ్రత్తగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలకు ముందు భూమా విఖ్యాత్‌రెడ్డి అధ్యక్షులుగా ఉన్న చక్రవర్తులపల్లె సొసైటి సభ్యత్వాన్ని విజయ పాలక మండలి రద్దు చేసిన విషయం పాఠకులకు విధితమే. విజయ డైయిరీలో ప్రతి ఏడాది ముగ్గురు డైరెక్టర్ల మూడేళ్ళ పదవీ కాలం ముగుస్తుంది. ప్రతి ఏడాది ముగ్గురు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా పాణ్యం నియోజకవర్గం నెరవాడ సరళమ్మ, ఆళ్ళగడ్డ నియోజకవర్గం గంగవరం ఉడత రమణ, బనగానపల్లె నియోజకవర్గం గిద్దలూరు కామిరెడ్డి చెన్నారెడ్డిల స్థానంలో ఎన్నికలకు డైయిరీ యాజమాన్యం షెడ్యూల్‌ను విడుదల చేసింది. ప్రస్తుతం విజయ డైయిరీ ప్రతిపక్ష వైసీపీ చేతిలో ఉంది. గత ప్రభుత్వంలో టీడీపీ చేతిలో ఉన్న విజయ డైయిరీని అప్పటి వైసీపీ ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించి కైవసం చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. ప్రస్తుతం రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటంతో తిరిగి డైయిరీని చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన డైరెక్టర్ల స్థానంపై టీడీపీ కన్నేసింది. అయితే డైరెక్టర్లను ఎన్నుకునే సొసైటిలు వైసీపీ మద్దతుదారులుగా ఉన్నారు. ఈ క్రమంలో ఎన్నికలు ఇరుపార్టీలకు ప్రతిష్టాత్మ


కార్యాలయం బయట కూర్చున్న భైఠాయించిన భూమా వర్గీయులు

కంగా మారాయి. ఖాళీ అవుతున్న డైరెక్టర్ల స్థానాలను దక్కించుకునేందుకు వైసీపీ ఒక వైపు, మండలిలో బలాన్ని పెంచుకునేందుకు టీడీపీలు ప్రయత్నిస్తున్నాయి. ఉదయం 11 గంటలకు నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడానికి ముందే కార్యాలయం వద్ద భూమా వర్గీయులు పెద్ద ఎత్తున చేరుకొని ఛైర్మెన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికలు అక్రమమంటూ కార్యాలయం ఎదుట భైఠాయించారు. కార్యకర్తలను అదుపు చేసేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. ఒక సమయంలో కార్యకర్తలు కార్యాలయంలోకి వెళ్ళేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల్లో శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉన్నట్లు పోలీసులు డైయిరీ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ఎండి ప్రకటించడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది. ఈ సమయంలో నామినేషన్ దాఖలు చేసేందుకు బనగానపల్లె మండలం బీరవోలు చెందిన సొసైటి అధ్యక్షురాలు ఎండితో వాగ్వివాదానికి దిగారు. ఆమెకు ఆయన సర్ది చెప్పారు. ఆమె మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మద్దదుతో నామినేషన్ వేయడానికి వచ్చినట్లు వెల్లడించి వెళ్లి పోయారు.


ఎండితో వాగ్వివాదానికి దిగిన బీరవోలు సొసైటి అధ్యక్షురాలు

## కార్యకర్తలే వైఎస్సార్సీపీ బలం.. ఎమ్మెల్యే విరుపాక్షి..

**ఆలూరులో ప్రతి వైసీపీ కార్యకర్తకు అండగా నేనుంటాను...**
**వైసీపీ మహిళా కార్యకర్తలతో ఆలూరులో మొదటి సమావేశం ఏర్పాటు..**
**జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు శశికళ కృష్ణ మోహన్.**
**ఆక్రమణకు గురైన చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే..**


ఎమ్మెల్యే విరుపాక్షిని సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

**ఆలూరు, మేజర్ న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలే వైసీపీ పార్టీకి బలం అని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు ఉమా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైసీపీ కార్యకర్తలు ఆత్మీయ సమావేశంలో నూతనంగా ఎంపిక అయిన జిల్లా నాయకులు,మండల కన్వీనర్‌లకు సన్మాన కార్యక్రమంతో పాటు ఎమ్మెల్యే విరుపాక్షిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సమావేశానికి జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణ మోహన్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ 2024లో వైఎస్ జగన్ చేపట్టిన నవరత్నాల లాంటి సంక్షేమ పథకాలు నచ్చక ఓడిపోలేదని కూటమి నాయకులు చెప్పిన సూపర్ సిక్స్ అబద్ధాల వల్ల వైసీపీ ఓటమి చెందిందని అన్నారు. అబద్ధాల మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కేవలం పెన్షన్ ను మాత్రమే పెంచి సూపర్ సిక్స్ పథకాలను ఆటకెక్కించారని అన్నారు. గెలిచిన నెల రోజుల్లో అసెంబ్లీలో రాష్ట్రానికి అయ్యే బడ్జెట్ ను చూసి భయమేస్తోందని చెప్పిన చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ఎలా అమలు చేస్తారని అదే జగన్


వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ ను సన్మానిస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి అయి ఉంటే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి ఒక్క నెల చాలు అని ఎమ్మెల్యే విరుపాక్షి, మహిళా నాయకురాలు శశికళ కృష్ణ మోహన్ లు అన్నారు. ప్రతి పార్టీ కి కార్యకర్తలే బలం అని నాయకుడిగా ఎదగాలంటే మొదట పార్టీకి సేవ చేయాలని అన్నారు. అనంతరం నూతనంగా పదవులు పొందిన నాయకులకు వైసిపి కార్యకర్తలు పూలమాలతో శాలువా కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి చిన్న ఈరన్న,ఉపాధ్యక్షులు ఎస్.కె.గిరి,వికలాంగుల సంఘం అధ్యక్షుడు వాల్మికి రామాంజినేయులు,ఎంపిపి రంగమ్మ,మండల కన్వీనర్ మల్లికార్జున, అరికెర వీరేష్,శేషప్ప, భాస్కర్ నాయుడు,లక్ష్మీ రెడ్డి,మారెప్ప,వరుణ్, తిక్క స్వామి,యల్లప్ప,కురువల్లి శివ,వెంకటేష్, ఉరుకుంద, రాముడు,రాజు,శ్రీధర్ రెడ్డి,వీరభద్ర రెడ్డి,లక్ష్మీ నారాయణ,భాష, నాగరాజు లు పాల్గొన్నారు.

**ఆలూరు చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే :** ఆలూరు చెరువులో టీడీపీ నాయకులు దాదాపు 3 ఎకరాలు కబ్జా చేసి రాత్రికి రాత్రి ప్లాట్ లు వేసి అమ్ముకుంటున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి కార్యకర్తలు తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే విరుపాక్షి చెరువును పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. చెరువును కబ్జా చేసి అక్రమాలకు పాల్పడుతున్న టీడీపి నాయకులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## షటిల్ టోర్నీ విజేతలకు బహుమతులు అందజేత


బహుమతులను అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో రెండు రోజుల నుండి జరుగుతున్న షటిల్ టోర్నమెంట్ శుక్రవారం ముగిశాయి. మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి స్మారక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షటిల్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి ఎమ్మిగనూరు జట్టుకు రూ. 10 వేల తోపాటు షీల్డ్, ఆళ్లగడ్డ జట్టుకు రూ. 10 వేలు నగదుతో పాటు షిల్డ్ ను అందజేశారు. అలాగే రెండో బహుమతి ఎమ్మిగనూరు జట్టుకు రూ. 5 వేలు, డోన్ జట్టుకు రూ. 5 వేలు నగదు తో పాటు షీల్డ్ లను మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, కౌన్సిలర్లు వహిద్, ఇషాక్ ల చేతులు మీదుగా క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని చూపించారు. ఆటల్లో గెలుపోవటంలను సమానంగా స్వీకరించి ముందుకు పోవాలన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారికి సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మదన్, షటిల్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరు ఎంపిడిఓగా నాగరాజు

**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :**



పెద్దకడుబూరు మండల ఎంపిడిఓగా నాగరాజు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంనందు పదవి భాద్యతలు స్వీకరించారు. అయితే ఈయన పంచాయతీ రాజ్ శాఖ నుంచి ప్రమోషన్ పై పెద్దకడుబూరు మండల ఎంపిడిఓ గా ఇక్కడికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తున్న ఇవోఆర్డీ ఎంపిడిఓ జయరాముడు ఇవోఆర్డీ గాను యధావిధిగా కొనసాగుతున్నారు.

## భార్గవరామ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః**

ఆళ్లగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మద్దూరు భార్గవ్‌రామ్ నాయుడుకు కొండాపురం గ్రామ టీడీపీ యువనాయకులు పైడెల పవన్ రెడ్డి, చవ్వా శివకుమార్ రెడ్డీలు, సి.హెచ్ షజ్ఞా రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల పక్షాన నిలబడే మంచి మనిషని ఆయన ఇలాంటి మరెన్నో జరుపుకోవాలని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెల్పుతున్నట్లు వారు తెలిపారు. అలాగే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవరామ్ నాయుడు, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలు ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని వారి ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని వారన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ప్రతిష్టకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం టీడీపీ నాయకులు పైడెల పవన్ రెడ్డి, చవ్వా శివారెడ్డి, వై.వి షజ్ఞా రెడ్డి, పి. బాలక్రిష్ణ, డి. శివ, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగ వివక్షను నిర్మూలిద్దాం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

లింగ వివక్షను నిర్మూలించాలని జె.కె.ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె.ఎస్.ఎస్ బ్రహ్మానందాచారి తెలిపారు. శుక్రవారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని బీరవోలు గ్రామంలో ఎస్సీ కాలనీ నందు 1వ అంగన్‌వాడి సెంటర్‌లో లింగ వివక్షపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ వివక్షను నిర్మూలించాలని బాలికా విద్యను ప్రోత్సహించాలని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. మగపిల్లలను, ఆడపిల్లలను సమానంగా చదివించాలని తెలిపారు. మనం ఫౌండేషన్ అధ్యక్షుడు చక్రవర్తి సహకారంతో మంచి జాగ్రత్తలు పాటించిన గర్భవతులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ మద్దమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్ విజయలక్ష్మి, ఆశా వర్కర్ శాంతి, గర్భవతులు పాల్గొన్నారు.



# నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం ఆవిర్భావం

**అధ్యక్షులుగా డాక్టర్ రవి కృష్ణ. ప్రధాన కార్యదర్శిగా ఎం.పీ.వి.రమణయ్య**





అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ప్రధాన కార్యదర్శి రమణయ్య

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అనుబంధంగా నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం( దివ్యాంగుల క్రీడా సంఘం) ప్రారంభించారు. అధ్యక్షులుగా డాక్టర్ గుర్రాల రవికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎం.పీ.వి. రమణయ్య, ఉపాధ్యక్షులుగా బాబా ఫక్రుద్దీన్ షేక్, సంయుక్త కార్యదర్శిగా మధు కుమార్, కోశాధికారిగా ఆలా మధు, కార్యవర్గ సభ్యులుగా వెంకట రావు, కోనేటి కళ్యాణి, వీరభరతుడులతో కార్యవర్గం ఏర్పడింది. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.పి. వి.రమణయ్య మాట్లాడుతూ దివ్యాంగులక్రీడలను ప్రోత్సహించడాని కి, దివ్యాంగ క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించడానికి ఈ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన క్రీడా విధానంలో ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు ఆదేశాలతో దివ్యాంగ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, దివ్యాంగుల క్రీడాభివృద్ధికి ప్రణాళిక ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. నూతన కార్యవర్గానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోనుగుంట్ల కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# సిబ్బంది కొరత నియామకం పై జిల్లా అధికారులు మౌనరాగం..?

**ఆర్ ఐ, రీ సర్వే డిటి సిబ్బంది కొరతతో బండి ఆత్మకూరు రెవెన్యూ కార్యాలయం**

**గ్రామసభలు, రిసర్వే సమస్యల పరిష్కారం ఎలా?**

**సిబ్బంది నియామకంపై జిల్లా అధికారుల మౌనరాగంపై మండల ప్రజలు అసహనం..**

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరత వేధిస్తుంది. ఇప్పటికే రీ సర్వే గ్రామసభల ద్వారా ప్రజలు, రైతుల నుండి తమ భూ సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున అధికారులకు దరఖాస్తులు అందించారు. గత నవంబర్ నెలలో జరిగిన గ్రామసభలలో 1100 పైగా దరఖాస్తులు సమర్పించగా, ఇటీవల నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా మరో 100 దరఖాస్తులు రూపంలో రైతుల నుండి భూ సమస్యలు పరిష్కారం చేయాలని రెవిన్యూ అధికారులకు విన్నవించుకున్నారు. ఇది ఇలా ఉండగా కార్యాలయంలో ఉండవలసిన అధికారుల కొరత వల్ల సమస్యల పరిష్కారం ఎప్పుడు అవుతాయోనని ప్రజలు అయోమయంలో పడ్డారు .గత సాధారణ ఎన్నికలలో భాగంగా బండి ఆత్మకూరు ఆర్ఐ గా ఆళ్లగడ్డ సీనియర్ అసిస్టెంట్‌ను నియమించగా, ఆమె కలెక్టర్ కార్యాలయానికి డిప్యూటేషన్ పై వెళ్లారు. అప్పటి నుండి ఆర్ఐ ఖాళీ స్థానాన్ని ఇప్పటివరకు జిల్లా అధికారులు భర్తీ చేయకుండా విస్మరించారు. కర్నూలు జిల్లా నుండి రీసర్వే డిటీ గా బండి ఆత్మకూరు కి నియమించిన రీ సర్వే గ్రామసభలు మొదలవక ముందే ఆ అధికారి మరో మండలానికి డిప్యూటేషన్ పై వెళ్ళారు. ఇప్పటికే మండలంలో రీ సర్వే సమస్యలకు అధికంగా ఉండడంతో పాటు తగినంత సిబ్బందిని నియమించడంలో జిల్లా అధికారులు మౌనరాగం ఆలపిస్తున్నడంతో మండల ప్రజలు, రైతులు తీవ్రంగానే అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్ స్థానాన్ని భర్తీ చేయగా ఆర్ ఐ నిర్వహించాల్సిన విధులు కూడా ఆయనే నిర్వహిస్తుండటం గమనార్హం. రీ సర్వే జరిగిన గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం సంబంధించిన రీ సర్వే డిటి స్థానాన్ని నియామకాన్ని జిల్లా అధికారులు విస్మరించడంతో సమస్యలు పరిష్కారం చూపిస్తారా లేక సమస్యలను అలాగే గాలికి వదిలేస్తారా అనే అనుమానాలు రోజు రోజుకు ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. తగినంత సిబ్బంది లేకపోవడంతో పాటు గ్రామ సభలలో ప్రజల నుండి పెద్ద ఎత్తున దరఖాస్తులు అదనంగా అందడంతో వాటిని పరిష్కరించడంలో మిగిలిన అధికారులకు పని భారంతో తలమునకలవు తున్నారు. బండి ఆత్మకూరు మండలం నుండి అధికారులను డిప్యూటేషన్ల పై వెళ్తున్న అధికారులు ఆ ఖాళీ స్థానాన్ని భర్తీ చేయడంలో జిల్లా బదిలీ చేస్తున్న జిల్లా అధికారులు ఖాళీలను ఎందుకు భర్తీ చేయడంలేదనే విమర్శలు రైతులు, ప్రజలు నుండి వినబడుతున్నాయి. మండలంలో భూ సమస్యల పరిష్కారం సక్రమంగా జరగాలన్న జిల్లా అధికారులు బండి ఆత్మకూరు రెవెన్యూ కార్యాలయంలో ఖాళీగా ఉన్న అధికారులను నియమించడంలో దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి

**-పకడ్బందీగా స్వచ్ఛత దీవాస్ నిర్వహించాలి**

**-మండల ప్రత్యేకాధికారిని శ్యామల**



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారిని శ్యామల

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దేందుకు ప్రతి నెల ముడవశనివారం స్వచ్ఛత దివాస్ పేరుతో కార్యక్రమము నిర్వహించుటకు ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయా గ్రామా సచివాలయం పంచాయితీ సెక్రటరీ ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రణాళికలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోవివిధ శాఖల అధికారులు,ఎన్నికైన వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలను,ప్రజలు యువత ఇలా ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో డ్రైనేజీ కాలువలు, చెత్త కుప్పలు, రోడ్లకు ఇరువైపులా ముండ్ల చెట్లను తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామ పంచాయతీ అధికారులు సీరియస్ గా తీసుకొని ఆయా శాఖల అధికారులను, ప్రజా ప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారిని శ్యామల, ఎంపిడిఓ. రాణెమ్మ, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి, ఎస్ఓ. శ్రీనివాసులు ఆయా గ్రామ సచివాలయం పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ దురుద్ధేశ్యంతోనే నాపై కేసు నమోదు..



డీలర్ .కృష్ణారెడ్డి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** స్థానిక అధికార పార్టీ రాజకీయ నాయకుల వోత్తిడి మేరకు సివిల్ సప్లయ్ అధికారులు నాపై అనవసరంగా కేసు నమోదు చేశారే తప్పా నేను ఏలాంటి అవక తవకలకు పాల్పడిన ధాఖాలాలు లేవని బసలదోడ్డి గ్రామానికి చెందిన డీలర్ కృష్ణరెడ్డి అన్నారు. శుక్రవారం బసలదోడ్డి గ్రామంలో అయన విలేకరులతో మాట్లాడుతూ తాను 20 సంవత్సరాలకు పైగా చౌకదుకాణ షాపు డీలర్ గా కొనసాగుతున్నానని ఏనాడు కార్డు దారునికి రేషన్ వేయకుండా వాపస్ పంపించ లేదని ఆయన చెప్పారు. అలాగే అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ప్రద్భోలంతోనే అధికారులు పై వోత్తిడి తెచ్చి నాడీలర్ షాపును తనఖీ చేయించి సరుకులు తక్కువగా ఉన్నాయని అధికారులతో చెప్పించి తనపై కేసు బుక్ చేసేవిధంగాచేశారని అయన అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల కౌటింగ్ రోజున కూడా నేను స్థానిక రాజకీయ నాయకులకు డీలర్ షిప్ కి రాజీనామా చేస్తాను మీలో ఎవరైనా తీసుకొండి అని కూడా చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. నాకేమి డీలర్ షాపు నడపాలని కోరిక లేదు. నాకు కాస్తా కూస్తో కొంత ఆస్తులు ఉన్నాయి. గ్రామంలోని ప్రతి కార్డు దారులకు సక్రమంగా నిత్యావసర సరుకుల అందేటట్లు పంపిణీ చేశాను తప్పా నేనేమీ సంపాదన చేసుకొవాలన్న ఉద్దేశ్యం అయితే నాకేమి లేదని ఆయన అన్నారు.

# ఎర్ర గూడూరులో పొలం పిలుస్తుంది



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని ఎర్రగుడురు గ్రామంలో శుక్రవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు మినుములలో తెల్ల దోమ తీవ్రతను తగ్గించడానికి అసిటమా ప్రైడ్ వంటి మందులు పిచ్చికారి చేయాలని సూచించారు. పిచికారి చేసేటప్పుడు ముందును మార్చి మరి పిచికారి చేయాలని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు జిలిగా మినుములు పెసర వంటి పంటలకు వేసుకోవాలని సూచించారు.

# కాల్వబుగ్గ రామేశ్వరుని హుండీ లెక్కింపు

**ఆదాయం రూ. 6,48,815**



**ఓర్వకల్లు ,మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వరస్వామి దేవస్థానం శాశ్వత హుండీ ని శుక్రవారం లెక్కించగా దేవస్థానానికి రూ. 6,48,815 అన్నదానం సత్రం హుండీకి రూ. 6,006లు వచ్చాయని ఆలయ ఈఓ మద్దిలేటి తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ డి రమేష్, పర్యవేక్షణలో ఆలయ ఈఓ టీ మద్దిలేటి, శ్రీ బాలాజీసేవా ట్రస్ట్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో 10నెలల 10 రోజుల హుండీని లెక్కించగా ఆలయానికి 648815 రూపాయలు వచ్చిందని తెలిపారు. సీసీ కెమెరాల నిఘానేత్రంలో హుండీలను తెరిచి లెక్కించారు. హుస్సేనాపురం గ్రామంలోని ఏపీజీబీ బ్యాంకు లో జమచేయడం జరిగిందని ఈ హుండి లెక్కింపులో ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ శివకృష్ణ,ఆలయ అర్చకులు కళ్ళే లక్ష్మినారాయణ శర్మ, ఆలయ సిబ్బంది, హుస్సేనాపురం గ్రామ పెద్దలు మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సుధాకర్,కాటినేని నారాయణ,రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణాపురం చేరుకున్న అహోబిలేశుని ఉత్సవ పల్లకీ



: పూజలు అందుకుంటున్న ఉత్సవ పల్లకీ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అహోబిల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పారువేట ఉత్సవ పల్లకి విశేషంగా పూజలు అందుకుంది. పారువేట ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం బాచేపల్లె గ్రామం నుండి కొందంపల్లె గ్రామానికి చేరుకుంది. అక్కడ ప్రజల నుండి విశేషంగా పూజలు అందుకున్న అనంతరం సాయంత్రం పల్లకి ఆర్ కృష్ణాపురం గ్రామం చేరుకుంది. గ్రామ శివారులకు చేరుకోగానే గ్రామ పెద్దలు, గ్రామాధికారులుమేళతాళాలతో స్వాగతం పలికారు. గ్రామంలోకి చేరుకోగానే స్వామివారు ఆయా తెలుపులపై ఆశీనులై భక్తుల నుండి పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా పల్లకిలో కొలువుదీరిన శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వామి లను దర్శించుకుని పూజలు చేశారు. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది. అహోబిలేశుని ఉత్సవ పల్లకికి ఆళ్లగడ్డరూరల్ ఎస్సైహరిప్రసాద్‌తమసిబ్బందితోకలిసిపూజ నిర్వహించారు.

# శ్రావ్య గీతాలు హిప్-హాఫ్ తోనే సాధ్యం కాదు

**ఎమ్మిగనూరు టౌన్,మేజర్ న్యూస్ :** శ్రావ్య గీతాలు హిప్-హాఫ్ తోనే సాధ్యమని ప్రముఖ కళాకారులు అర్మాన్ మాలిక్, అమిత్ త్రివేది, నీతి మోహన్ నిఖిత గాంధీ లు పేర్కొన్నారు. హిప్-హాఫ్ బీట్స్‌తో సమకాలీన బాలీవుడ్ లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాల మిశ్రమంగా వారు అభివర్ణించారు. ఇది రాయల్ స్టాగ్ బామ్ బాక్స్ తిరిగి పరిచయం చేస్తున్నట్లు సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ కార్తీక్ మొహింద్రా , పేర్నాట్ రికార్డ్ ఇండియాలో లోబర్ బిజినెస్ డెవలప్మెంట్ లు ఇలా అభి వర్ణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ " ప్రజలను ఐక్యం చేయడానికి మరియు స్వచ్ఛమైన మేజిక్ యొక్క లక్షణాలను సృష్టించడానికి మ్యూజిక్ యొక్క విశ్వ జన నీయ భాషను ప్రత్యేకించి లైవ్ అనుభవాలు.. ఈ విశేషమైన శక్తిని కలిగి ఉందన్నారు. రాయల్ స్టాగ్ యువతకు మ్యూజిక్ను తమ కీలకమైన అభివృద్ధి మూల స్తంభంగా సంబరం చేయడం కోసం కొనసాగిస్తూ ఉందని చెప్పారు. మూడో ఎడిషన్ విడుదల చేస్తున్న సందర్భంలో ఉత్తేజ భారీత మైన కొత్త సౌండ్ స్కోపుతో అనుభవాన్ని పెంచడానికి సిద్ధంగా ఉందని దక్షిణా సియా సీఈవో అజయ్ గుప్త స్పష్టం చేశారు. " లీవ్ ఇట్ లార్జ్ సిద్ధాంతాన్ని రాము విస్తృతం చేస్తున్నామని స్పష్టం చేశారు.

# ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం.. కేసు నమోదు



అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడ్డ ట్రాక్టర్లు

**సి.బెలగల్ క్రైమ్ న్యూస్ :** మండల పరిధిలోని తుంగభద్ర నది నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను శుక్రవారం స్వాధీనం చేసుకోనీ కేసు నమోదు చేశామని ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు. ఎస్ఐ. తిమ్మా రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం తుపతరాల గ్రామానికి చెందిన ఆరు, చిన్న తాండ్రపాడుకు చెందిన ఒక్క ట్రాక్టర్, ఉత్తనూర్ గ్రామానికి చెందిన ఒక్క ట్రాక్టర్ లు మండల పరిధిలోని తిమ్మందొడ్డి గ్రామ సమీపంలో తుంగ భద్రనది లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సమాచారం అందడంతో పోలీసు సిబ్బందితో కలిసి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకునీ కేసు నమోదు చేయడమైనదని తెలిపారు.

సూర్య

శనివారం | 18 జనవరి 2025

## విజయ డెయిరీ ఎన్నికల ప్రక్రియను

# టీడీపీ వర్గీయులు అడ్డుకోవడం సరికాదు

■ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల జిల్లా సహకార పాల ఉత్పత్తి సంస్థ డైరెక్టర్ల ఎన్నికల ప్రక్రియను అధికార టీడీపీ వారు పెద్ద ఎత్తున అప్రజాస్వామ్యంగా దౌర్జన్యంగా నామినేషన్లను వేయకుండా అడ్డుకోవడం సరికాదని నంద్యాల జిల్లా వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల విజయపాల డెయిరీకి సంబంధించి ఖాళీగా ఉన్న మూడు డైరెక్టర్ల పదవులకు ఎన్నికలను నిర్వహించేందుకు నామినేషన్లను కోరడం జరిగింది. పోలీసులు ఈ పరిస్థితిని నియంత్రించలేమని ఎన్నికల అధికారి పాల డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్‌కు తెలియజేయడంతో ఎండీ ఈ ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. అనంతరం ఎన్నికల వాయిదాపై నూనెపల్లెలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నంద్యాల జిల్లా వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ అప్రజాస్వామికంగా ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం కాదని అన్నారు. ఖాళీగా ఉన్న డైరెక్టర్లకు సంబంధించి ఎన్నికలు నిర్వహించేందుకు కో ఆపరేటివ్ సొసైటీ అధికారులు, జిల్లా కలెక్టర్, హైకోర్టు మార్గనిర్దేశంతో ఎన్నికలను జరిపేందుకు సంబంధిత అధికారులు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ముందస్తుగా పోలీసులు గట్టి చర్యలు చేపట్టాల్సిందన్నారు. ఎన్నికలను అడ్డుకొనేందుకు టీడీపీ వర్గీయులు పాల ఉత్పత్తి కర్మాగారం కార్యాలయం ఎదుట దౌర్జన్యం చేసి నామినేషన్లను వేయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. ఇలా దౌర్జన్యాలకు దిగి అడ్డుకోవడం చూస్తే ఎన్నికలకు విలువ లేకుండా పోతుందన్నారు. పాల ఉత్పత్తి కర్మాగారాన్ని ఏకంగా మూసి వేయాలన్న కుట్రలు పన్నుతున్నారో తెలియాల్సి ఉందన్నారు. టీడీపీ అధికారంలో డెయిరీలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయన్నారు. పార్టీలకు అతీతంగా పాల సొసైటీ అధ్యక్షులు నామినేషన్లు వేయవచ్చని అడ్డుకోవడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ భూమా విఖ్యాతరెడ్డి రూ.కోటి 30లక్షలు రుణంగా తీసుకుని చెల్లించని పక్షంలో వారి డైరెక్టర్ పదవికి అనర్హుడిగా ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే పాల ఉత్పత్తి సంస్థలో డైరెక్టర్‌గా ఉంటూ పాల కార్మాగారాని ఏర్పాటు చేసి వ్యాపారం చేయడం కో ఆపరేటివ్ సొసైటీ మాక్స్ చట్టానికి వ్యతిరేకం కాబట్టి రెండు కారణాలతో అనర్హుడిగా ప్రకటించడం జరిగిందన్నారు. అలాగే ఖాళీగా ఉన్న మూడు డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలను జరిపించేందుకు అధికారులు చేసిన ప్రక్రియను అడ్డుకోవడం మంచిదికాదన్నారు. ఎన్నికలు జరగకుండా హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందన్నారు.

## 18 నుంచి స్వచ్ఛ ఆంధ్ర...స్వచ్ఛ దివస్



నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీన జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి వెల్లడించారు. ప్రతినెల మూడో శనివారం అన్ని నివాశిత ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, అసుపత్రులు, బస్‌స్టాపులు, రైల్వే స్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ ప్రైవేట్ సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో కలిసి పనిచేయాలన్నారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ర్యాలీని ప్రారంభించడంతో పాటు ఆర్టీసీ బస్టాండ్‌లో స్వచ్ఛత కార్యక్రమంలో తాను పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖకు ఒక నోడల్ అధికారిని నియమించామన్నారు ఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ, గ్రామస్థాయి సిబ్బంది అందరూ ప్రత్యేక దృష్టి సారించి విజయవంతం చేయాలన్నారు.

## రాజకీయ ఎదుగుదలను

# ఓర్వలేకనే హత్యకు కుట్ర...

### వైయస్ఆర్‌సిపి మండలాధ్యక్షుడు సోమేష్‌యాదవ్ ప్రధాన ముద్దాయి

### నెలరోజుల పాటు రెక్కి.....రాడ్లు, కారంపొడి, కార్ సీజ్



ముద్దాయిల అరెస్ట్‌ను చూపుతూ సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీనివాసులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** డోన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోట్రికే హరికిషన్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే ఆయనపై హత్యాయత్నం జరిగినట్లు డోన్ డిఎస్‌పి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ కోట్రికే హరికిషన్ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే వైసిపి మండల అధ్యక్షుడు సోమేష్‌యాదవ్, ఆయన సోదరుడు శేఖర్‌యాదవ్‌లు కోట్రికే హరికిషన్‌పై కక్ష్య పెంచుకున్నారని, అదేవిధంగా నెహ్రూనగర్‌లోని మున్సిపల్ స్థలంలో ఆక్రమించి శేఖర్‌యాదవ్ ఇల్లు ఉండటంతో మున్సిపల్ అధికారులు హెచ్చరించారని అందుకు కారణం కూడా హరికిషనే అనే కారణంతో ఎలాగైనా ఆయనను అంతమొందించాలని కుట్ర పన్నినట్లు ఆయన తెలిపారు. అందుకోసం నెల రోజుల పాటు రెక్కి నిర్వహించి, ఈ నెల 6వ తేదిన గుత్తిరోడ్డులో బైక్‌పై ఒంటరిగా వస్తున్న కోట్రికే హరికిషన్‌ను కారుతో గుద్ది హత్యాయత్నం చేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారని తెలిపారు. పోలీసుల సమగ్ర విచారణ అనంతరం సోమేష్‌యాదవ్, శేఖర్‌యాదవ్, రఫీ, దూద్‌పీరాలు నేరం ఒప్పుకొని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వద్ద లొంగిపోయినట్లు తెలిపారు. హత్యాయత్నంకు ముద్దాయిలు ఉపయోగించిన రాడ్లు, కారంపొడి, కారును సీజ్ చేసి ముద్దాయిలను రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ ఇంతియాజ్‌భాష, రూరల్ సిఐ సిఎం రాకేష్, ఎస్సై శరత్‌కుమార్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ బీసి సంక్షేమ సంఘం ప్యాపిలి మండల ఇంచార్జ్‌గా ఎస్ఈ.రమేష్‌గౌడ్



సన్మానిస్తున్న బీసి సంఘం నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** కర్నూలు జిల్లా కేంద్రం లోని బీసి భవన్‌లో జరిగిన బీసి నాయకుల సమావే శంలో నంద్యాల జిల్లా, డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండలం, చిన్నపూదిళ్ళ గ్రామా నికి చెందిన ఎస్ఈ. రమేష్ గౌడ్‌ను జాతీయ బీసి సంక్షేమ సంఘం ప్యాపిలి ఇంచార్జ్‌గా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ప్రకటించారు. ఈ సందర్భంగా బీసిల కోసం అనునిత్యం, అహర్నిషలు పనిచేస్తానని ఎస్ఈ.రమేష్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్యాపిలి మండల స్థాయిలో గ్రామీణ, వార్డు స్థాయిలో కమిటీల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే ప్యాపిలి మండల జాతీయ బీసి సంఘం ప్యాపిలి మండల ఇంచార్జ్‌గా ఎన్నిక కావడం వలన బీసి సంఘం నాయకులు శాలువాతో సత్కరించారు.

## సీఎం మాట నిలబెట్టుకున్నారు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతర ప్రయత్నంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక గ్రాంట్ తెచ్చి ఊపిరి పోశారని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు కృషితోనే కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440కోట్లు ప్రకటించిందన్నారు. గత ఐదేళ్లుగా నాటి వైసీపీ ప్రభుత్వ కుట్రలను చేధించి ప్రజల భాగస్వామ్యంతో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా తెలుగుదేశం పార్టీ ఉద్యమాలు చేసిందన్నారు. నేటి కూటమి ప్రభుత్వంలో కేంద్రానికి పరిస్థితిని వివరించి మళ్లీ విశాఖ ఉక్కుకు ఊపిరి, జీవం పోశారన్నారు. ఇక విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు స్వస్తి పలికినట్లేనన్నారు.

## రూ.8లక్షలతో గ్రామ ముఖద్వారం ఏర్పాటు

**– 19న ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**




**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో రూ.8 లక్షలతో గ్రామ ముఖద్వారం నిర్మించారు. గ్రామానికి చెందిన గొర్ల గిడ్డయ్య కుమారుడు కూసినేని శేఖర్ (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్) తన సొంత నిధులు రూ. 8లక్షలు వెచ్చించి ముఖద్వారం నిర్మించారు. గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన హజరత్ సయ్యద్‌మునీర్‌బాష(మునుస్వామి) ఉరుసు సందర్భంగా ఈ నెల 19వతేదీన ఆదివారం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ గ్రామ ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్నట్లు టీడీపీ నాయ కలు కూసినేని రవి తెలిపారు. మునుస్వామి ఆశీస్సులతో గ్రామాన్ని మ రింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కూసినేని శేఖర్ తెలిపారు.

## అన్నదానం చేయడం చాలా గొప్ప కార్యం



అన్నదాన కార్యక్రమంలో ఎస్వీ దంపతులు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** శివదీక్షా పరులకు25ఏళ్ల నుంచి అన్నదానం నిర్వహించడం చాలా గొప్ప కార్యమని వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మాజీ అధ్యక్షురాలు ఎస్వీ విజయమనోహరి అన్నారు. నగరలలోని నగేశ్వరస్వామి దేవాలయంలో శ్రీశైల శివదీక్ష పరుల సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని గత 25ఏళ్లు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు, భక్తులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి పలకీ సేవ



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** నందవరం శ్రీ సాక్షిమాత చౌడేశ్వరీ దేవి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందర్భంగా అమ్మవారి పల్లకిసేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్దలతో అలంకరించి వేదమంత్రోచ్ఛర నడుమ పల్లకిలో కూర్చొబెట్టి హాజరైన భక్తుల సమక్షంలో ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ జి. కామేశ్వరమ్మ, ఆలయ సిబ్బంది ఆలయ అర్చకులు పాల్గొన్నారు.